1

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## నిజామాబాద్-కామారెడ్డి

బుధవారం | ఆగస్టు 21, 2024 | www.navatelangana.com


## ఆస్పత్రుల్లో మహిళా వైద్యులకు రక్షణ కల్పించాలి



- 7వ రోజుకు జూడాల నిరసన

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

కలకత్తాలో మెడికల్ స్టూడెంట్‌పై లైంగికదాడి, హత్య ఘటనను నిరసిస్తూ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్(జూడా)ల నిరసన మంగళవారం 7వ రోజు కొనసాగింది. ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులలో డ్యూటీ డాక్టర్లకు సరైన డ్యూటీ రూమ్‌లు, వాష్‌రూమ్‌ల సౌకర్యం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్డినెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో అవసరమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రులలో ఎస్ పి ఎఫ్ బలగం భద్రతా సిబ్బందిని పెంచాలన్నారు. అనంతరం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రాన్ని అందజేశారు. న్యాయం జరిగే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

## ఎస్సారెస్పీకి 11వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



**నవతెలంగాణ-నిజామాబాద్‌డెస్క్**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 11,240 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. అదే విధంగా ప్రాజెక్టు ప్రధాన కాలువలకు సాగు కోసం 4453 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు(80.5 టీఎంసీల)కు గాను ప్రస్తుతం 1081.90 అడుగుల(50.388 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. గతేడాది ఇదే సమయానికి 1090.10 అడుగుల(78.868 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి మంగళవారం వరకు ప్రాజెక్టుకు 50.260 టీఎంసీల నీరు వచ్చి చేరగా.. 7.710 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేశారు.

# రైతుకు.. రుణమాఫీ శోకం

- ముందస్తుగా రుణం తీసుకున్నా.. ఆలస్యంగా నమోదు
- ఆధార్ ఒకరిది.. మాఫీ మరొకరికి
- అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంతో అర్హులకు అందని మాఫీ

**నవతెలంగాణ-మాక్లూర్**

రైతులను రుణవిముక్తులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ పథకం అమలు చేపట్టింది. కానీ అధికారుల, బ్యాంకు సిబ్బంది తప్పిదాలతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. ముందస్తుగా రుణాల రెన్యూవల్ చేసుకున్నా.. అధికారుల అలసత్వంతో ఆలస్యంగా నమోదు చేయడంతో ఎక్కువ మంది రైతులు రుణమాఫీ పొందలేక పోయారు. అదే విధంగా బ్యాంకర్ల కొర్రీలు, సిబ్బంది నిర్లక్ష్యంతో మరింత మంది రైతులు ఈ పథకానికి దూరమైయ్యారు. దీంతో జిల్లా వ్యాప్తంగా నిత్యం రైతులు ఏదో ఒక చోట నిరసనలు చేపడుతూనే ఉన్నారు. తమకు అర్హత ఉన్నా అందకపోవడంతో మనోవేదనకు గురవుతున్నారు. అయినా కానీ ఇటు అధికారులు, ఇటు పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రైతురుణం మాఫీని మూడు దశల్లో చేపట్టింది. దీనికి కటాఫ్ తేదీగా 2023 డిసెంబర్ 9వ తేదీగా నిర్ణయించారు. మొదట దశగా రూ. లక్షలోపు, రెండవ సారి రూ. లక్షన్నర వరకు, మూడవ సారి రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15న పూర్తి చేసింది. కాగా తమకు రుణమాఫీ కాలేదంటూ ఎక్కువ సంఖ్యలో రైతులు వాపోతున్నారు.

నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలోని రైతులు ప్రభుత్వం నిర్ణయించిన కటాఫ్ తేదీ కంటే ముందే రుణాలు తీసుకున్నా.. వారి వివరాలు తరువాత తీసుకున్నట్లు రికార్డుల్లో నమోదు చేశారు. దీనితో రైతులు రుణమాఫికి అర్హులైనప్పటికి వారికి రుణమాఫి రాలేదు.

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో ఐదు వేల మంది సభ్యులు ఉన్నారు. అందులో 1347 మంది రైతులు పంట రుణం తీసుకున్నారు. మొదటి సారిగా 280 మందికి రూ. 81,97,636, రెండవ సారి 124 మందికి రూ. 6,04,014, మూడవ సారి 64 మందికి రూ. 44,12,935 రుణమాఫీ చేసింది. మొత్తం 468 మందికి రుణమాఫీ అందింది. మిగతా 879 మందికి రూ. 4,19,32,170 రావాల్సి ఉంది. మూడు దశలలో కుడా తమ రుణమాఫి రాలేదని రైతులు సొసైటీ చుట్టూ, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఎవ్వరూ కూడా సరైన సమాధానం చెప్పడం లేదు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోవాల్సి వస్తుంది. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి సరిగ్గా విధులు నిర్వహించని సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం చేయాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు. ఇదే విషయమై అధికారులను ఆరా తీయగా.. రుణాలు రాని రైతుల వివరాలన్నీ ఉన్నతాధికారులకు నివేదించినట్టు తెలిపారు.



మాక్లూర్ సొసైటీ కార్యాలయం

**ఒకరి ఆధార్‌తో మరొకరికి రుణమాఫీ**

అధికారుల తీరు నిత్యం వివాదాస్పదమవుతూనే ఉంది. సొసైటీలో రుణం లేకున్నా మాదాపూర్ గ్రామానికి చెందిన మరియమ్మ ఆధార్ కార్డు నెంబర్‌తో గొట్టుముక్కల గ్రామానికి చెందిన మరియమ్మకు పంట రుణమాఫి వచ్చింది. మాదాపూర్ గ్రామానికి చెందిన మారియమ్మకు సొసైటీలో రుణం లేదు. ఇండియన్ బ్యాంక్‌లో ఉంది. అది కూడా రుణమాఫి రాలేదు.

### రికార్డుల్లో తప్పుగా నమోదు చేశారు

**పదాల ప్రసాద్ గౌడ్, రైతు, మాక్లూర్.**



సకాలంలో రికార్డుల్లో నమోదు చేయని సొసైటీ సిబ్బందిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి. 2023 సెప్టెంబర్ 27వ తేదీనా రూ.62 వేల లోను తీసుకున్నా. కానీ సొసైటీ రికార్డులో 2023 డిసెంబర్ 21వ తేదీనా లోన్ తీసుకున్నట్టు నమోదు చేశారు. క్రాప్‌లోన్ రుణమాఫి అర్హుడనై కూడా రుణమాఫి రాలేదు. ఇందుకు కారణమైన సొసైటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి. నాకు రుణం వచ్చిన తేదీ ఆధారంగా విచారణ చేపట్టి లోనుమాఫీకి చర్యలు తీసుకోవాలి.

### కటాఫ్ తేదీకంటే ముందే రుణం తీసుకున్నాం

**ప్రమోద్, రైతు, బొంకన్ పల్లి.**



ప్రభుత్వం ప్రకటించిన కటాఫ్ తేదీ కంటే ముందే రుణం తీసుకున్నప్పటికీ సొసైటీ సిబ్బంది సకాలంలో రికార్డుల్లో నమోదు చేయలేదు. 2023 మార్చి 17వ తేదీనా రూ. లక్ష 25వేలు రుణం తీసుకున్నా. కానీ నాకు ఇంకా రుణమాఫీ కాలేదు. సొసైటీలోకి వచ్చి అడిగితే.. మాకేం సమాచారం లేదంటూ చెప్తున్నారు. ఎవరిని అడగాలో తెలియడం లేదు.



కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి మాట్లాడుతున్న రమేశ్‌బాబు

## దొంగ పట్టాలతో దండుకున్న వారిని శిక్షించాలి

- మేయర్ భర్త దండుశేఖర్‌పై చర్యలు తీసుకొని పేదలకు న్యాయం చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

పేదలకు దొంగ పట్టాలు ఇచ్చి లక్షల రూపాయలు దండుకున్న సూత్రధారులు, పాత్రధారులను శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని నాగారం ప్రాంతంలో గల భారతీ నగర్ కాలనీవాసులు కూల్చిన ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలని లబ్ధిదారులతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో అధికార పార్టీ అండతో దండు నీతు కిరణ్ భర్త చంద్రశేఖర్ కొద్దిమంది అనుచరులను పెట్టుకొని పేదల అవసరాలను ఆసరా చేసుకుని ప్రభుత్వ భూముల్లో, చెరువు శిఖం భూముల్లో దొంగ పట్టాలు చేసి లక్షల రూపాయలు అవినీతికి పాల్పడినప్పటికీ నాటి ప్రభుత్వం, నేడు ఉన్న ప్రభుత్వం కానీ ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని తెలిపారు. ఉన్న ఆస్తులను తాకట్టు పెట్టి గూడు కోసం రేకుల ఇండ్లు నిర్మించుకుంటే పేదల పైన మాత్రం అధికారులు జులుం చేసి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ముందస్తు సమాచారం లేకుండా పేదలను ఇంట్లో నుంచి బయటకు పంపించి ఇండ్లను కూల్చడం సరికాదన్నారు. వారిని ఆదుకోవటానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పరిహారం చెల్లించటంతో పాటు మోసం చేసి దొంగ పట్టాలిచ్చిన అధికార పార్టీ నాయకులపైన చట్టపర చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించినప్పుడే ఇంకొకసారి ఇటువంటి తప్పులు జరగవని ఆయన అన్నారు. అదేవిధంగా నగరంలో ప్రభుత్వ భూముల్లో దొంగ పట్టాలు ఇచ్చిన వాటన్నిటిని వెలికి తీసి పేదలకు ప్రభుత్వం పట్టాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) నగర నాయకులు సుజాత, కటారి రాములు, నాయక్ వాడి శ్రీనివాస్, లబ్ధిదారులు షేక్ మునీర్, ఆరీ బేగం, అనీఫా, తదితరులు పాల్గొన్నారు.

## 12 మందిపై కుక్కదాడి



ట్రీట్‌మెంట్ పొందుతున్న మహిళ.. నాయకుల ధర్నా

**నవతెలంగాణ-బోధన్**

బోధన్ పట్టణంలోని కుమ్మర గల్లి, తట్టికోట్ కాలనీలో ఓ వీధి కుక్క స్వైర విహారం చేస్తూ కాలనీవాసులపై దాడులకు తెగబడింది. దీంతో ఏకకాలంలో 12 మందిపై వీధికుక్క దాడి చేయడంతో వారు తీవ్రగాయాలు పాలయ్యారు. గాయాలైన వారిని స్థాని కులు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో గర్భిణీతో సహా 12 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిలో నాలుగేళ్ల బాలుడు కూడా ఉన్నాడు. తట్టికోటలో ఇంటిముందు కూర్చున్న మహిళపై సైతం కుక్కదాడిచేసి గాయపరిచింది. క్షతగాత్రులను వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

కాగా పట్టణంలో కుక్కల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని ఆన్‌ఆద్మీ పార్టీ నాయకుడు జునేద్ అహ్మద్, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వినోద్ ఆధ్వర్యంలో స్థానికులు పట్టణంలో ధర్నా నిర్వహించారు. సీఐ వీరయ్య ఘటనా స్థలానికి చేరుకుని వారిని సముదాయించారు. కుక్కల బెడదను అరికట్టాలని డిమాండ్ చేశారు. పట్టణంలో కుక్కల బెడదను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ అధికారులు, పాలక వర్గం పట్టించుకోక పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు రాస్తా రోకో చేయడంతో వాహనాలు నిలిచి పోయాయి.

## రుణమాఫీ కోసం రైతుల ఆరా



రైతువేదికలో రైతుల ఆరా..

**నవతెలంగాణ-మోపాల్**

మోపాల్ మండలం కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో మంగళవారం రోజున 2 లక్షల రూపాయల పైన రుణమాఫీ కానీ రైతులు తమ పట్టా పాస్ బుక్ జిరాక్స్‌లు పట్టుకొని రైతు వేదికలో గంటలు తరబడి బారులు తీరారు. తమ మాఫీకి సంబంధించిన వివరాలను అడుగుతూ అలాగే వారికి దానికి సంబంధించిన పత్రాలను వారికి అందజేశారు. ప్రభుత్వం సరైన క్లారిటీ ఇవ్వకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారు. ఒక రేషన్ కార్డులో ఐదుగురు కుటుంబ సభ్యులు ఉండి, ఆ ఐదుగురు సభ్యులకు రెండు లక్షల వరకు క్రాప్ లోను ఉంటే వారికి తల రెండు లక్షల వరకు రుణముంటే దాదాపు 10 లక్షల రూపాయలు ఉంటుంది. మాఫీ వచ్చేది రెండు లక్షలు కానీ మిగతా ఎనిమిది లక్షలు కట్టడం అనేది అసాధ్యం, ప్రభుత్వమే సరైన క్లారిటీతో ఆ సభ్యులలో ఒకరి పేరుని కేటాయిస్తే ఆ సభ్యులలో ఒకరికైనా సంపూర్ణ న్యాయం జరుగుతుంది. కానీ ఏ విధంగా మాఫీ చేస్తారో సరైన నిబంధనలు లేవని రైతులు వాపోతున్నారు.

## వ్యవసాయ సలహాదారుగా పోచారం

- శ్రీనివాస్‌రెడ్డికి క్యాబినేట్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ



సీఎంతో పోచారం(ఫైల్)

**నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)**

బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎమ్మెల్యేకు రాష్ట్ర క్యాబినేట్ హోదా లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి క్యాబినేట్ హోదా లభించడంతో బాన్సువాడలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేపట్టాయి.

గతంలో టీడీపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల్లో మంత్రిగా పోచారం పని చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పోచారం వ్యవసాయ శాఖ మంత్రిగా కేటాయించారు. ఆ తర్వాత శాసన సభాపతిగా పనిచేశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి బాన్సువాడ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సలహ మేరకు పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అన్ని శాఖలపై పట్టు గల పోచారం శ్రీనివాస్ రెడ్డికి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పదవి ఇచ్చిందని బాన్సువాడ మరింత అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్ తెలిపారు. బాన్సువాడకు రాష్ట్ర చైర్మన్ , ప్రభుత్వ సలహదారుని పదవి ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్ష సూచన.. అప్రమత్తంగా ఉండాలి

- ధరణి ముసాయిదాపై ప్రజాభిప్రాయం తీసుకోవాలి
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

గత కొన్ని రోజుల నుంచి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తుండగా, రానున్న ఐదు రోజులు మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు చేసిన నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్థవంతంగా ఎదుర్కొనేలా క్షేత్రస్థాయి సిబ్బందిని సమాయత్తం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి మంగళవారం భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024పై వర్క్ షాప్ ఏర్పాటు, ధరణి, ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులతో సమావేశమై కీలక సూచనలు చేశారు. జిల్లాలో వర్షాల వల్ల నెలకొని ఉన్న పరిస్థితుల గురించి సంబంధిత శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన కుండపోత వర్షానికి జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ కమాన్ వద్ద వర్షపు జలాలు నిలిచిపోయి ఒకింత ఇబ్బందులు ఎదురైన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సాధారణ జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

కాగా, ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024పై ప్రజల నుంచి సీసీఎల్ఏ వెబ్సైట్ www.ccla.telangana.gov.in ద్వారా సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతోందని అన్నారు. దీనిపై జిల్లా స్థాయిలోనూ మేధావులు, రెవెన్యూ చట్టం పట్ల అవగాహన కలిగి ఉన్న వారితో వర్క్‌షాప్ నిర్వహించి, వారి నుంచి సేకరించిన అభిప్రాయాలను క్రోఢీకరించి సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీకి పంపించేలా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెన్యూవల్ చేసుకున్నా.. మాఫీ కాలే

- బ్యాంకర్లు లిస్టు పంపకపోవడంతో రుణమాఫీ రాలే
- అధికారుల నిర్లక్ష్యంతో ఆపడం సరికాదు
- పలు చోట్ల రైతుల ఆందోళనలు
- అర్హులందరికీ రుణమాఫీ చేయాలి : రైతు సంఘం డిమాండ్

**నవతెలంగాణ-వర్ని/నసురుల్లాబాద్/సదాశివనగర్/దోమకొండ/ఆర్మూర్**

సకాలంలో క్రాప్‌లోన్ రెన్యూవల్ చేసుకున్నా రుణం మాఫీచేయలేదని, కటాఫ్ తేదీ కంటే ముందే లోన్ తీసుకున్నా.. అధికారుల నిర్లక్ష్యంతో ఆలస్యంగా నమోదు చేయడంతో రుణమాఫీ కాలేదని రైతులు వాపోయారు. మరో చోట బ్యాంకర్లు సకాలంలో లిస్టు ఉన్నతాధికారులకు పంపకపోవడంతో తమకు రుణమాఫీ అందకుండా బ్యాంక్ ఎదుట ధర్నా చేపట్టారు. బ్యాంక్ ఉద్యోగులు చేసిన తప్పులకు తాము రుణమాఫీ పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ధర్నా విషయం తెలుసుకున్న పోలీసులు, ప్రజాప్రతినిధులు రైతు రుణమాఫీ సమాచారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

**సదాశివనగర్ :** మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో 2లక్షల రుణమాఫీ కాలేదని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట రైతులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే రుణమాఫీ చేయాలని రైతుల డిమాండ్ చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వ్యవసాయ అధికారి ప్రజాపతికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బొల్లివెల్లి మహేందర్ రెడ్డి, పైడి జనార్దన్, ఎడ్ల నర్సింలు, చక్రధర్‌గౌడ్, సంకరి విఠల్, గడ్డం ఆంజనేయులు, గడ్డం రాజ్ కుమార్, పయ్యావుల గంగాధర్, పయ్యావుల చంద్రం, లింబాయాల శ్రీనివాస్‌రెడ్డి, ఆస మహేష్, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



నసురుల్లాబాద్‌లో రాస్తారోకో చేపడుతున్న రైతులు

**బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో రుణమాఫీ కాలేదు**

**దోమకొండ :** మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు వద్ద ఆయా గ్రామాలలో ని రైతులు రుణమాఫీ వర్తించకపోవడంతో మంగళవారం బ్యాంకు ముందు ధర్నా ను చేపట్టారు. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో రెండు లక్షల రూపాయలలోపు క్రాప్‌లోన్ ఉన్నా మాఫీ కాలేదని తెలిపారు. బ్యాంకు అధికారులు రుణమాఫీ వివరాల లిస్ట్ సమాచారం ప్రభుత్వానికి పంపకపోవడం వల్ల చాలా మంది రైతులకు కెనరా బ్యాంకులో రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వెంటనే కెనరా బ్యాంకు మేనేజర్ రాజేష్ రైతులతో మాట్లాడి ప్రతి రైతుకు రుణమాఫీ వచ్చేటట్టు చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు భూపాల్ రెడ్డి, శ్రీకాంత్, శంకర్, రాజు, లక్ష్మన్, నర్సింలు, స్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

**రుణమాఫీ కోసం బ్యాంక్ ముట్టడి.. రాస్తారోకో**

**నసురుల్లాబాద్ :** నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్‌ను మండల రైతులు ముట్టడించారు. రుణమాఫీ ఎందుకు రాలేదంటూ బ్యాంక్ మేనేజర్‌ను నిలదీశారు. అనంతరం బ్యాంక్ ఎదుట రోడ్డుమీదకు చేరుకొని రాస్తారోకో చేపట్టారు. అన్ని రకాలుగా అర్హత ఉన్నా మూడు విడుతల్లో తమ పేరు రాలేదని ఆవేదన చెందారు. ఎన్నిక సమయంలో ఎలాంటి కొర్రీలు లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు ఏదో ఒక కారణంతో రుణమాఫీ చేపట్టకపోవడం సరికాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు వినతిపత్రం ఇవ్వాలని బ్యాంక్ మేనేజర్ చెప్పడంతో రైతులు వినతిపత్రం ఇచ్చారు. ఈ విషయం ఉన్నత అధికారులకు సమాచారం అందించి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. దీనితో రైతులు శాంతించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామ రైతులు పాల్గొన్నారు.



మోస్రాలో కెనరా బ్యాంక్ ఎదుట రైతుల ధర్నా

### అర్హులందరికీ రుణమాఫీ చేయాలి : రైతుసంఘం డిమాండ్



వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

**ఆర్మూర్ :** రైతులందరికీ రుణమాఫీ [illegible] ఈ సందర్భంగా [illegible] రాష్ట్ర ప్రభుత్వం [illegible] సుమారు 40 శాతం మంది రైతులు రుణమాఫీ కాక అనేక అవస్థలు పడతున్నారని, బ్యాంకుల చుట్టూ వ్యవసాయ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారనిఅన్నారు. ఆధార్ కార్డు లింక్ లేదని రేషన్ కార్డు లేదని పేరుతో చిన్న చిన్న కొర్రీలతో రుణమాఫీ చేయకుండా అడ్డుకోవడం సరికాదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎలాంటి లింకు లేకుండా రైతులందరికీ కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

వ్యవసాయ శాఖ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ నాలుగో దఫా రెండు లక్షల పైన ఉన్న రైతులందరికీ లిస్ట్ అవుట్ చేసి, రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, [illegible] మిగతా అమౌంట్ రైతులు కట్టుకోవాలని ఇప్పటివరకు కానీ రైతులు ప్రభుత్వ ఆదేశానుసారం తీసుకొని వారందరికీ కూడా గ్రామసభల్లో రైతుల వివరాలు తెలుసుకొని రుణమాఫీ కానీ వారి ఖాతాలో రుణమాఫీ అయ్యే విధంగా చూస్తామని తెలిపారు ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తోగటి భూమన్న, రైతులు బి రవి, వల్లెం ఎర్రన్న, బూస భాస్కర్, వినోదు చల్లగారికి అశోక్ తెనుగు రాములు తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్‌లో..



దోమకొండలో..

## వివాహ ఖర్చులకోసం రూ.10వేల సాయం

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మెండోరా మండలంలోని వెల్కటూర్ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి కూతురు వివాహ ఖర్చుల నిమిత్తం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రూ. పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. పేద కుటుంబానికి చెందిన భాగ్యలక్ష్మి కూతురు వివాహం నిశ్చయమైంది. పేద కుటుంబం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన వివాహ ఖర్చుల నిమిత్తం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని తన అనుచరులతో పంపించారు. మంగళవారం ఆ ఆర్థిక సహాయాన్ని వెల్కటూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భాగ్యలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమ్ రవి, నాయకులు సోం రాజేందర్, సోమ్ రవీందర్ సతీష్, శ్రీనివాస్, రంజిత్, కిట్టయ్య, సురేష్, సలిం, రాజ్ మహమ్మద్, మహిపాల్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై దరఖాస్తుల స్వీకరణ

- భారీగా వస్తున్న దరఖాస్తులు

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

పంట రుణాల మాఫీకి సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు గాను ఆయా మండలాల వారీగా నోడల్ అధికారులను నియమించి వారి ద్వారానే మాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను డిచ్‌పల్లి, ఇందల్‌వాయి నోడల్ అధికారులు యం. సుధామాధురి, శ్రీకాంత్ కుమార్ ఆధ్వర్యంలో దరఖాస్తులను స్వీకరించారు. డిచ్‌పల్లి మండలంలోని నడిపల్లి రైతు వేదికలో ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి గ్రామంలోని రైతు వేదికలో రుణమాఫీ కాని రైతులు తమ రూణమఫీ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు వివరిస్తూ అవసరమైన వాటిని జిరాక్స్‌లో రూపంలో స్వీకరిస్తున్నారు. ప్రభుత్వం నుండి పూర్తిస్థాయిలో రుణమాఫీకి సంబంధించిన విధి విధానాలు రాకపోవడంతో వారందరితో త్వరలోనే పూర్తిస్థాయిలో రైతులకు సమాచారం చేరవేస్తామని అన్నారు. ఇప్పటికైతే దరఖాస్తుల రూపంలో స్వీకరిస్తున్నట్లు నోడల్ అధికారులు నవ తెలంగాణతో వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రకాష్ గౌడ్, సతీష్, రమాకాంత్, మండల రెవెన్యూ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు లిస్టు తయారీపై శిక్షణ

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజక వర్గంలో స్పెషల్ రివిజన్ సమ్మరీలో భాగంగా ఓటరు లిస్టు తయారీ విషయంలో బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ సూపర్వైజరీ ఆఫీసర్లకు నగరపాలక సంస్థ కార్యాలయంలో మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణ కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లు ఓటు నమోదు చేసుకోవాలని, షిఫ్ట్ అయిన వారు వివరాలు నమోదు చేసుకోవాలని, మరణించిన వివరాలు నమోదు చేయాలని ప్రజలను కమిషనర్ కోరారు. కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డుల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

**నవతెలంగా-కమ్మర్‌పల్లి**

మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఆస్పత్రిలో సీజనల్ వ్యాధులతో వైద్యం పొందిన రోగులకు సంబంధించిన రికార్డులను ఆయన తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులతో చికిత్స తీసుకున్న వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందనే వివరాలను ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు. డెంగ్యూ బాధితుల జాబితాలో ఒక్కరిని మాత్రమే మండలంలోని హాస కొత్తూర్ గ్రామ పంచాయతీకి చెందిన తీగల యోగేశ్వరిగా చెందినట్లుగా గుర్తించడం జరిగింది. ప్రస్తుతం యోగేశ్వరి కోలుకొని, పూర్తి ఆరోగ్యంతో బాగున్నారని ఆసుపత్రి ఆరోగ్య సిబ్బంది ఎంపీడీవోకు వివరించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సదాశివ్, ఆస్పత్రి ఆరోగ్య విస్తీర్ణ అధికారి చింత సత్యనారాయణ, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేసిన పలువురు

**నవతెలంగాణ-ముప్కాల్**

మండలంలోని నల్లూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆర్థిక సాయం కింద దరఖాస్తులు చేసుకున్న వారికి చెక్కులు రావడంతో బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు అర్హులైన ఆరుగురు లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. అనంతరం లబ్ధిదారులు మాజీ సీఎం కేసీఆర్ కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బర్కం నరేష్, డాక్టర్ నవీన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, మంగలి గంగాధర్, పుట్టి నర్సయ్య, బక్కం భూమేష్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఫుట్‌బాల్ విజేతలుగా విజయ్ విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ సీనియర్ వుమెన్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్-2024 పోటీలు ఈ నెల 16 నుంచి 19 వరకు పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలలో నిజామాబాద్ జట్టు తరపున విజయ్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న సి.హెచ్.జాహ్నవి యాదవ్, జె.మధుశ్రీ, 8వ తరగతి చదువుతున్న సి.హెచ్.హరిణియాదవ్‌లు పాల్గొని మొదటి బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయి ఫుట్‌బాల్‌లో మొదటి బహుమతిని కైవసం చేసుకున్న విద్యార్థులను విజయ్ హైస్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

## 22న జిల్లాస్థాయి యోగ పోటీలు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నిజామాబాద్ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22న జిల్లాస్థాయి యోగా పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐశ్వర్య, గంగాధర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలోని కిసాన్ గంజ్‌లోని ఉమా మహేశ్వరి ఫంక్షన్ హాల్‌లో పోటీలు ఉంటాయని తెలిపారు. గెలుపొందిన వారు ఈ నెల 31, సెప్టెంబర్ 1న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. 8 నుంచి 45 ఏళ్లలోపు వారికి ఆయా కేటగిరీల వారీగా పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గలవారు బర్త్ సర్టిఫికెట్, మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో ఉదయం 8 గంటలలోపు హాజరు కావాలని సూచించారు. వివరాలకు గారు 80749 82200, 81064 20241 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## త్వరలో క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు

**నవతెలంగాణ-ఆర్మూర్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలూర్ లో మండల క్రీడాలను ఆలూర్ మండలంలోనే నిర్వహించాలని మంగళవారం సమావేశం నిర్వహించినారు. మండలంలోని ఏ పాఠశాలలో నిర్వహించాలో తదుపరి సమావేశంలో నిర్ణయిస్తామని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల క్రీడలు నిర్వహించుటకు జరిగిన సమావేశానికి మండల విద్యాశాధికారి రాజా గంగారాం, మిర్దపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ టి యు అధ్యక్షులు మహమ్మద్ అశ్ఫాక్ అహ్మద్, వివిధ పాఠశాలల పిడిలు రాజేష్, సురేందర్, సుజాత, పిఈటి రజిని తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి: మాట్లాడుతున్న నాయకులు



భీంగల్‌లో...



ముప్కాల్‌లో...

# ఆరు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

**కమ్మర్‌పల్లి :** ఆరుగ్యారంటీల హామీతో ఓట్లు దండుకొని అధికారం లోకి వచ్చిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలను వంచనకు గురి చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి విమర్శించారు. మంగళ వారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెం టీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాం గ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తు న్నా ఆరు గ్యారెంటీల అమలులో విఫలం చెందిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులను మోసం చేస్తూ, ఆగస్టు15 లోపల రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను అవమాన పరుస్తూ రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలోని కొద్దిమంది రైతులకు రుణమాఫీ చేసి, మొత్తం రైతాంగానికి రూ.2లక్షల రుణమాఫీ అమలు చేశామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకోవడం సరైంది కాదన్నారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో రైతులకు పూర్తిస్థాయిలో ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు అండగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రైతుబంధు సమితి మండలంలోని మాజీ కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్యాల సుభాష్‌గౌడ్, రైతు విభాగం మండల అధ్యక్షుడు రాజశేఖర్, యువజన విభాగ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రఘు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంటి కంటి నరేందర్, మైనార్టీ సెల్ నాయకులు పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రతి రైతుకి రుణవిముక్తి కలిగించాలి..**

**బాల్కొండ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ పూర్తిస్థాయిలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రైతులందరికి ఏకకాలంలో పూర్తిస్థాయిలో ఎలాంటి షరతులు లేకుండా 2లక్షల వరకు రుణమాఫీ ప్రకటించాలని సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. రుణమాఫీ అయ్యేవరకు మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుల ఇళ్లను ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బాల్కొండ పట్టణ అధ్యక్షులు సాగర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాగౌడ్, నాగులాపల్లి రాజేశ్వర్, పెండేల శ్రీకాంత్, పెద్ద బాల రాజేశ్వర్, కన్న పోశెట్టి, చిన్న బాల రాజేశ్వర్, మజారోద్దీన్, రాంరాజ్ గౌడ్, ఈపీ. నారాయణ, ఎంఏ షాహిద్, ప్రసాద్ గౌడ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం**

**భీంగల్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు గడుస్తున్న వాటిని అమలు చేయడంలో విఫలమైతుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనకంటి నర్సయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులను మోసం చేస్తూ, ఆగస్టు15వ తేదీ లోపల అందరి రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, చౌటుపల్లి రవి మాజీ జెడ్పిటిసి, కౌన్సిలర్లు బోదిరే నరసయ్య,మూత లింబాద్రి, పర్స నవీన్, మాజీ సర్పంచులు సిద్ధపల్లి రాములు, రాగి నరసింహ చారి నాయకులు కర్నె సత్య గంగయ్య,పతాని లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

**రుణమాఫీ అంటూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ**

**ముప్కాల్ :** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్నా ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని రైతులను మోసం చేస్తూ ఆగస్టు15 లోపల



బాల్కొండ: మాట్లాడుతున్న నాయకులు

రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కొద్దిమంది రైతులకు రుణమాఫీ చేసి, రూ.2లక్షల రూపాయలను రుణమాఫీ అమలు చేశామని చెప్పడం సరైంది కాదన్నారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో రైతులకు రుణమాఫీ చేయకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు అండగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మరోవైపు పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ చేస్తున్న సమయంలో మండల వ్యవసాయాధికారిలతో పాటు ఏఈవో లను బదిలీలు చేయడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జోషి ఉమ శంకర్, టి.సాయన్న, నవీన్, వై.గంగాధర్, ముత్తెన్న, నేర గంగాధర్, నల్లూర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

**ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి..**

**ఏర్గట్ల :** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని స్థూపం ఎదుట కూర్చొని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏకకాలంలో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు. అలాగే ఈ నెల 24 న చలో ఆర్మూర్ లో భాగంగా మామిడిపల్లిలోని శ్రీసాయి గార్డెన్ లో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ తరపున నిర్వహించబోయే రైతు సమావేశానికి కుటుంబానికి ఇద్దరు చొప్పున(భార్య, భర్త) హాజరు కావాలని అనుకుంటున్నామని తెలిపారు. ఒకవేళ రెండు లక్షల రూపాయల రుణమాఫీ కానీయెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు. వ్యవసాయ విస్తీర్ణాధికారి (ఏఈఓ)మనీషా ధర్నా ప్రదేశానికి రావడంతో ఆమెకు రైతులు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఏఈఓ మనీషా మాట్లాడుతూ...ఇప్పటి దాకా ఏ రైతుకు రుణమాఫీ కాలేదో వారి వివరాలను అందజేయాలని తెలిపారు. ప్రభుత్వం ఒక సైట్ ను కేటాయించిందని, వారి వివరాలను అందులో పొందుపరుస్తామని అన్నారు. సాంకేతిక కారణాలతో, రేషన్ కార్డు, పట్టా పాస్ బుక్ లేనివారికి రుణమాఫీ ఆగినట్లుగా తెలిసిందని చెప్పారు. రుణమాఫీ కానీ రైతులు వారి వివరాలతో కూడిన జిరాక్స్‌లను అందజేయాలని, మీ పేరుపై రిఫెన్స్ ఐడి ఇచ్చి, బుక్‌లో రాసుకుని పైకి పంపిస్తామని తెలిపారు. అర్హులైన రైతులకు కచ్చితంగా రుణమాఫీ అవుతుందని సర్ది చెప్పడంతో శాంతించారు. ఎస్సై బి.రాము అక్కడికి వచ్చి రైతులు సంయమనం పాటించాలని, సమస్య పరిష్కారమవుతుందని రైతులకు తెలిపారు. రైతులు ఉపేంధర్ రెడ్డి, బర్మ చిన్న నర్సయ్య,బద్దం ప్రభాకర్, బద్దం హన్మాండ్లు, కొలిప్యాక శ్రీనివాస్ రెడ్డి, పోతుకూరి మహేష్, కూశ లింబాద్రి,నాగిరెడ్డి రాజశేఖర్, నెరేళ్ళ నరేంధర్, రాజేష్, మారు నరేష్, దేవుడు నర్సయ్య, ఈరపట్నం నరేష్, కొమ్ముల రత్న, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల నీటి గుంతలను పూడ్చి వేయాలి

- ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

ఇండ్లలో ఉన్న నల్ల నీటి గుంతలను పూడ్చివేయాలని ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని హాసకొత్తూర్ గ్రామ పంచాయతీలో డ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు నివాస గృహాలను ఆయన సందర్శించారు. పలు నివాస గృహాల్లో నల్ల నీటి పైపుల వద్ద గుంతలు ఉండి, ఆ గుంతల్లో నీరు నిల్వ ఉండడాన్ని ఆయన గమనించారు. ఆ గుంతల్లో ఉన్న నల్ల నీటి పైపు ద్వారా ఇంటి యజమాని తాగునీటిని పట్టుకోవడాన్ని ఆయన గుర్తించారు. వెంటనే నల్ల నీటి గుంతను పూడ్చి వేయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నల్ల నీటి గుంతల వల్ల నీరు కలుషితం అవుతుందని, కలుషితమైన నీటిని తాగడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడతారన్నారు. గ్రామంలోని ప్రజలు తమ ఇండ్లలో ఉన్న నల్లనిటి గుంజాలను స్వచ్ఛందంగా పూర్తి వేసుకొని పైపు ద్వారానే నీటిని పట్టుకోవాలని సందర్భంగా ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సదాశివ్, పంచాయతీ కార్యదర్శి నరసయ్య, పంచాయతీ సిబ్బంది, ఆశాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనపంటతో మనమే వ్యాపారం చేసుకుందాం..

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

రైతులంతా ఏకమౌదామని మనం పండించిన పంటతో మనమే వ్యాపారం చేసుకుందామనే ఆలోచనతో ఇందూరు డిచ్‌పల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎఫ్ పి ఓ మహాజన సభ మంగళవారం నడ్పల్లి రైతు వేదికలో చైర్మన్ మచ్చల నాగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాజన సభలో గత ఆడిట్ నివేదికను ఆమోదించారు. ఇదివరకే ఉన్న పాలకవర్గాన్ని మరో మహాసభ వరకు కొన సాగించేందుకు ఆమోదించారు. చైర్మన్‌గా ముచ్చర్ల నాగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎఫ్‌పిఓ అభివృద్ధికి వ్యాపారం చేయాలని, బెల్లం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. సంస్థలో నూతనంగా సభ్యులను చేర్పించాలని, రైతులకు పభుత్వం నుండి వచ్చే సబ్సిడీలను అందించాలని, రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు అందించాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఆకుల పాపయ్య, వేల్పూర్ భూమయ్య, సిఈఓ వాసరి సాయినాథ్, కొండేలా సాయరెడ్డి, దేవస్వామి, జె బూమారెడ్డి, పద్మ, ఎం రాజన్న, చిన్నన్న, నర్సయ్య కృష్ణాగౌడ్, రజిత, ఆశన్న సూర్యరెడ్డి, జె పి గంగాధర్, శివ, అకౌంటెంట్ రాజకుమార్, రైతులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్లకు, పోలీస్ సిబ్బందికి రాఖీలను కట్టిన ఐద్వా నాయకులు



పోలీసులకు రాఖీ కడుతున్న ఐద్వానాయకులు

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

రాఖీ పండుగ రోజు కూడా సొంత ప్రాంతాలకు వారి ఇండ్లలోకి వెళ్లకుండా కలకత్తాలో జరిగిన ఘటనపై నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లకు, రక్షణ కల్పిస్తున్న పోలీస్ సిబ్బందికి ఐద్వా ఆధ్వర్యంలో స్వయంగా రాఖీలు తయారుచేసి కట్టారు. వాటిపై సేవ్ ద సేవియర్, సేవ్ ద ఉమెన్, సేవ్ ద చిల్డ్రన్స్ అని రాసి డాక్టర్లకు పోలీస్ సిబ్బందికి కట్టారు.

ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. మనమంతా కులం, మతం ప్రాంతీయత అనే తేడాలు లేకుండా అన్నా చెల్లెళ్ల లాగా అక్క తమ్ముడు లాగా కలిసి బతకాలన్నారు. మనదేశంలో ఏ ఆడపిల్లకు ఎక్కడ ఏం జరిగినా కలిసికట్టుగా పోరాడుదాం అని అన్నారు. దీనికి ఐద్వా ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. నిరంతరం ప్రజల్ని మహిళల్ని మేలుకొలిపేందుకు ఎప్పటికప్పుడు వస్తున్న సమస్యలపై ఆందోళన విషయంలో ముందుంటుందని అన్నారు. కలకత్తాలో జరిగిన అమ్మాయి విషయంలో న్యాయం జరగకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలుఅనిత, కే లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యునిగా దినేష్ ఎన్నిక

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ సభ్యునిగా దినేష్‌ను ఎన్నుకున్నారు. నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నూతన జిల్లా కమిటీ సభ్యుడిగా తెలంగాణ యూనివర్సిటీకి చెందిన యూనివర్సిటీ ఉపాధ్యక్షులు దినేష్ ఎన్నికయ్యారు. భవిష్యత్తులో ప్రైవేట్ కార్పొరేట్ ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా, తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానన్నారు. విద్యా రంగంలోని సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తానిమని అన్నారు. ఎన్నికకు సహకరించిన ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకు క్రీడా సామగ్రి విరాళం

**నవతెలంగాణ-భీంగల్ రూరల్**

ప్రముఖ విద్యదాత క్రీడాదాత ఏనుగు దయానంద్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లికొండకు క్రీడా పరికరాలు (హాకీ స్టిక్స్ వాలీబాల్స్, వాలీబాల్ నెట్, ఖో ఖో పోల్స్, క్రీడా దుస్తువులు) దాదాపు 50 వేల రూపాయల క్రీడా సామాగ్రిని అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, వ్యాయమా ఉపాధ్యాయుడు డీ. చిన్నయ్య, ఉపాధ్యాయ బృందం, పల్లికొండ వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.దయానంద్ రెడ్డి ఇచ్చిన హాకీ స్టిక్స్‌తో పల్లికొండ లో హాకీ క్రీడా సెంటర్‌ను ప్రారంభించారు. ఏనుగు దయానంద్‌రెడ్డికి స్కూల్ తరపున, గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేసిన పలువురు

# 35మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

- బంకిట్‌హాల్లో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహణ
- 35 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్
- రూ.2లక్షల 38వేల 200 స్వాధీనం
- నాలుగు కార్లు, ఒక బైక్ సీజ్

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మండల కేంద్ర శివారులోని ఓ బంకిట్‌హాల్లో గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న పేకాట స్థావరంపై సోమవారం అర్ధరాత్రి పోలీసులు మెరుపు దాడి చేశారు. పక్కా సమాచారం మేరకు భీంగల్ సిఐ నవీన్ ఆధ్వర్యంలో కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి, తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. 35 మంది పేకాటరాయులను అదుపులోకి తీసుకొని, వారి నుంచి పెద్ద మొత్తంలో రూ.2లక్షల 38వేల 200 స్వాధీనం చేసుకొని, నాలుగు కార్లు, ఒక బైక్ సీజ్ చేశారు. వీరిలో బోధన్, బాన్సువాడ, మంచిర్యాల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. వీరందరిపై కేసు నమోదు చేసి, నిర్వాహకులపై విచారణ జరుపుతున్నట్లు ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు.



పేకాటరాయుళ్లను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
బుధవారం | ఆగస్టు 21, 2024 | www.navatelangana.com



## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తూర్పు రాజులు పాల్గొని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైన్ రమేష్, హైమద్, మదర్, సంగని బాలయ్య, సంగని బాబా, వెంకట్‌రెడ్డి, పరమేష్, బిస గణేష్, గడ శంకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## మహిళా క్యాంటీన్ ఏర్పాటుకు షెటర్ల పరిశీలన

నవతెలంగాణ-సదాశివనగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తిల్లో భాగంగా మహిళా ద్వారా క్యాంటీన్ ఏర్పాటుకు ప్రభుత్వ భవనం కావాలని అందులో భా గంగా కలెక్టర్ ఆదేశాలతో ఎస్సీ కార్పొరేషన్ షెటర్స్ సదాశినగర్ హెడ్ క్వార్టర్ లో ఉన్నందున వాటిని పంచనామా చేయించి పిడి సురేందర్ ఆధ్వర్యంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు శోబమ్మకు తాళం చెవిలు అప్పగిం చారు. ఇక్కడ 5 షెటర్స్ ఉండటంతో తద్వారా టిఫిన్ సెంటర్స్ ఏర్పాటు చేసుకొని మహిళలు లాభాలు పొందాలని ఆర్థిక పరిపుష్టి సాధించాలని పిడి ఆర్‌డిఓ సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ సంతోష్ కుమార్, ఎంపీఓ సురేందర్, డిపిఎం రమేష్‌బాబు, ఏపీఎం రాజారెడ్డి, సీసీలు, సిఏలు అకౌంటెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఆఫీసు మా ఇష్టం

- ఉదయం 11గంటలు దాటినా.. అధికారుల జాడేలేదు
- ప్రజలకు ఇబ్బందులు

నవతెలంగాణ-బిచ్కుంద

ప్రజల సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులకు సమయపాలన పాటించాలని ఖచ్చితమైన నిబంధనలు ప్రభుత్వం విధించినప్పటికీ 'మా ఆఫీసు మా ఇష్టం. ఎప్పుడైనా వస్తాం.. ఎప్పుడైనా వెళ్తాం.. మమ్మల్ని ఎవరేం చేయలేరు.' అనే ధీమాతో సమయపాలన పాటించడం లేదు కొందరు ఉద్యోగులు.

ఉదయం 11గంటలు దాటినా మండలంలోని మండ ల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయంతో పాటు విద్యాశాఖ, ఉపాధి హామీ తదితర శాఖల అధికారులు, ఉద్యోగులు సమయ పాలన పాటించకపోవడంతో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలు అధికారుల రాక కోసం వేచి చూడా ల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభు త్వ ఉద్యోగులు తమ నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వ కార్యాలయ



అధికారులు లేక మండల పరిషత్ కార్యాలయంలో ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

మే కదా వివిధ పనులపై వచ్చిన ప్రజలు తమ కోసం వేచి ఉంటారులే అనే ధీమాతో ఉండడం ఆశ్చర్యానికి గురిచే స్తుంది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయం 11 గంటల సమయం దాటుతున్నా ఖాళీ కుర్చీలు దర్శనమిస్తుండ టంతో ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉద్యోగం పట్ల నిర్లక్ష్య ధోరణి ఏ స్థాయిలో కనిపిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

**ఎమ్మెల్యే హెచ్చరించిన తీరుమారని అధికారుల ధోరణి..**

ప్రజల కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటూ పనిచేయాల్సిన ప్రభుత్వ అధికారులు అలసత్వం వీడి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజల నుండి ఆయా శాఖల అధికారులపై ఫిర్యాదులు అందుతున్నాయని అలసత్వం వీడి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రభుత్వ అధికారులపై చర్యలు తప్పవని గతంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అధికారులను హెచ్చరించారు. కొన్ని రోజులు సమయపాలన పాటించిన ప్రభుత్వ ఉద్యోగులు తమను ఎవరు గమనిస్తారులే అనే ధీమాతో సమయపాలన పాటించకుండా తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు.

బిచ్కుంద మండలం జిల్లా కేంద్రం నుంచి వంద కిలోమీటర్ల దూరంలో ఉండడం జిల్లా అధికారుల పర్యవేక్షణ, పర్యటనలు ఉండవనే ధీమాతో మండల అధికారులు సమయపాలన పాటించకుండా అలసత్వం వహిస్తున్నారు. బిచ్కుంద మండలంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని, వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజల కోరుతున్నారు.

బిచ్కుంద రైతు వేదికలో కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సిన వ్యవసాయ అధికారి 12 గంటలు దాటినా హాజరు కాకపో వడం వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మాత్రమే హాజరుకావ డంతో మండల వ్యవసాయ అధికారి తమ విధుల పట్ల నిర్లక్ష్యం కనపడుతుంది.

## ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగల్‌పాడ్ గ్రామంలో బహుజన వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కిష్టగౌడ్, ఉపాధ్యాక్షుడు సుధీర్‌గౌడ్, క్యాషియర్ కరుణాకర్ గౌడ్, మాణిక్యాల సురేష్ గౌడ్, అరుణ్ గౌడ్, సుభాష్ గౌడ్, ఐలెందుల స్వరాజ్ గౌడ్, చేపూరి శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, తాటి, కొమరగౌడ్, మాజీ ఎంపీటీసీ అర్గుల వనజ నాగరాజు, మాజీ సర్పంచ్ బట్టు హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోండి

- వ్యవసాయ విస్తరణ అధికారి సుప్రియ

నవతెలంగాణ-పోతంగల్

రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి సుప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్‌తో ఆధార్‌కార్డు, అకౌంట్‌నెంబర్, పట్టాదారు పాసుబుక్‌ల జిరాక్స్‌లు మండలంలో 2 లక్షలలోపు (కుటుంబంలో) రైతులు రుణమాఫీ కానీ వాళ్ళు, రైతువేదిక, పోతంగల్‌లో అప్లికేషన్‌తోపాటు ఆధార్‌కార్డు జిరాక్స్, అకౌంట్ నెంబర్, పట్టాదారు పాసుబుక్ జిరాక్స్‌లతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇవ్వాలని వ్యవసాయ విస్తరణ అధికారి సుప్రియ తెలిపారు.

## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్ చారిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమామ్, తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, నాయకులు మురళిగౌడ్, సుధాకర్, ఫరూక్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందొద్దు

- మండల వ్యవసాయ విస్తీరణ అధికారి

నవతెలంగాణ-వర్ని

రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ విస్తీరణ అధికారి నగేష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణ మాఫీ కానీ రైతులు వ్యవసాయ అధికారుల వద్ద అప్లికేషన్ ఫారం తీసుకోని రైతులకు సంబంధించిన కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డు జిరాక్స్‌లు, రేషన్‌కా ర్డు జిరాక్స్, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్‌లు మండల రైతు వేదికలలో వ్యవసాయ అధికారులకు అందించాలని తెలిపారు.

## ఎల్ఆర్ఎస్ స్కీంపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

నవతెలంగాణ-రెంజల్

లేఅవుట్ రెగ్యులరేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) స్కీంపై ప్రత్యేక అధికారులతో అవగాహన కల్పించినట్టు ఇన్చార్జ్ ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి, రెవెన్యూ అధికారి, ఇరిగేషన్ అధికారితో గ్రామ కార్యదర్శులకు భవన నిర్మాణ అనుమతులపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాలలో నూతనంగా భవన నిర్మాణం చేపట్టిన వారికి ఇంటి నెంబర్ కోసం ఈ ముగ్గురు అధికారుల సమక్షంలో ఇంటింటి సర్వే నిర్వహించి అనుమతులు ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. రెంజల్ మండలంలో సుమారు 142 నూతన భవన నిర్మాణం చేసిన లబ్ధిదారులకు అనుమతులను ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక బృందంలో మండల పంచాయతీ అధికారి రఫీ హైమద్, మండల రెవెన్యూ అధికారులు రవికుమార్, నీటిపారుదల శాఖ ఏఈ భుజంధర్, గ్రామ కార్యదర్శులు రాజేందర్ రావు, నవీన్, సలాం, సతీష్ చంద్ర, బి.రాణి, అశోక్‌రావు, భాస్కర్, సాతాపూర్ కారోబార్ మంగురాం తదితరులు పాల్గొన్నారు.

## మోస్రా మండల ఏఈఓగా సప్తగిరి

నవతెలంగాణ-వర్ని(మోస్రా)

మండల ఏఈవోగా కొత్తగా ఛార్జ్ తీసుకున్న సప్తగిరి ని మండల ప్రజా ప్రతినిధులు మంగళవారం సన్మానించా రు. కార్యక్రమంలో మోస్రా మండలాధ్యక్షులు కొత్మీర్కర్ లక్ష్మణ్, డిసిసి డెలిగేట్ ప్రవీణ్‌గౌడ్, కిసాన్‌కేత్ అధ్యక్షులు తోట రాజు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అశోక్, చింతకుంట మాజీ ఉపసర్పంచ్ నాగులస్వామి, ఇరపురం గంగాధర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

## మొక్కలతోనే మానవ మనుగడ

- డిఆర్‌డిఓ పిడి సురేందర్



మొక్కను నాటుతున్న డిఆర్‌డివో పిడి సురేందర్

నవతెలంగాణ-రామారెడ్డి

మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని డిఆర్‌డిఓ పిడి సురేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఉప్పల్వాయి ఎస్సీ హాస్టల్లో, గురుకుల కళాశాలలో మొక్కలు నాటి నీరు పోశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈస్సన్నపల్లి పల్లె ప్రకృతివనాన్ని, కస్తూర్బా గురుకుల పాఠశాల, అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు. శ్రీ స్వయంభూ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గోజారి లచ్చిరెడ్డిని శాలువాతో సన్మానించారు. నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీడి వామన్‌రావు, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, ఏపిఓ ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు క్రాంతికుమార్, సత్యవతి, అరవింద రెడ్డి, స్వర్ణలత, టిఏలు జగదీశ్వర్‌రెడ్డి, నరసయ్య శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దోమలతోనే అనేక రోగాలు

- నివారణ చర్యలపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ వినయ్‌కుమార్

నవతెలంగాణ-రెంజల్

దోమల వలన వచ్చే వ్యాధులను నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కుమార్ అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని వీరన్నగుట్ట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులకు దోమలు, దోమల వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. దోమల వల్ల పైలేరియా, మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డెంగ్యూ వ్యాధి అనేది ఈజిప్ట్ ఎడి ఫ్లై అనే దోమ కాటు వల్ల సంభవిస్తుందని, ఈ దోమ పుట్టిన వ్యక్తిని ఐదు రోజుల నుంచి పది రోజులలో వ్యాధికారక డెంగ్యూ వ్యాధికి గురవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాధి సోకిన వారికి నీరసం, తలనొప్పి లాంటివి వస్తాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారులు కరిపే రవీందర్, చింతాల శ్రావణ్‌కుమార్, ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీలు పాల్గొన్నారు.

# గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్న సంగమేశ్వర్ సస్పెండ్

- క్రమశిక్షణ పార్టీలో గ్రూపు రాజకీయాలు చెల్లవు
- మండలాధ్యక్షులు ధరాస్ సాయిలు

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ పార్టీ అలాంటి పార్టీలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలు చెల్లవని కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలకు పాల్పడుతున్న మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంఘమేశ్వరును పార్టీ నుంచి సస్పెం డ్ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దరాస్ సాయిలు ప్రకటించారు. మంగళవారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశా న్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. గ్రూప్ రాజకీయాలకు పాల్పడే వారు పార్టీకి అవస రం లేదని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని నాయకులు, కార్యకర్తలు హైకమాండ్ దష్టికి తీసుకువెళ్లినందుకు పార్టీ ఆయన చేష్టలను గుర్తించి పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్న ట్లు ప్రకటించాలని హైకమాండ్ ఆదేశాల మేరకు ఆయన ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షు లు తెలిపారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు చౌలవార్ హనుమాన్లు, రామ్‌పటేల్, రమేష్ వట్నల్వార్, కర్రేవార్ రాములు, కొండ గంగాధర్, ప్రజ్ఞ కుమార్, బాలు యాదవ్, జావీద్ పటేల్, బండివార్ గోపి, దిగంబర్, సంతో ష్ పటేల్, రచ్చ కుశాల్, హనుమంత్ యాదవ్, ధైదల్ రాజు, శివాజీ రాథోడ్, ఇరువంత్ దేశ్ముఖ్, గల్పే వార్ హను మంత్, అమూల్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

**కాంగ్రెస్ యువ నాయకుల్లో ఆనందం..**

'మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే టిడిపిలో ఉన్నప్పుడు, బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు నేనే మొనగాన్ని.. నేనే ఎమ్మెల్యేను అంటూ బాగా ఫీలయ్యావు. ఎలాంటి గ్రూప్ రాజకీయాలు నడిపించినా నీ రాజకీయమే నడిచింది. కానీ కాంగ్రెస్ పార్టీలో అదే ఫీలింగ్ అంటే చెల్లదు. క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణగానే నడవాలి. హైకమాండ్ మాటలు వినకుంటే పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోక తప్పదు.' అని కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు బాలు యాదవ్ తెలిపారు. గ్రూప్ రాజకీయాలకు పాల్పడుతున్న మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్‌ను అధిష్టానం సస్పెండ్ చేయడంతో మండల కేంద్రంలోని గాంధీచౌక్ ఆవరణలో యువ నాయకులు టపాకాయలు కాలుస్తూ సంతోషం వ్యక్తం చేశారు.

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఉప్పల్వాయి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో రామారెడ్డి పిహెచ్‌సీ వైద్యులు సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. 63 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన మందులు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వ్యక్తిగత శు భ్రతతో పాటు, చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే ఉపాధ్యాయులకు, వైద్యులకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరాం, వైస్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, అధ్యాపకులు, వైద్య సిబ్బంది హెచ్ఈ జార్జ్, జానకమ్మ, చంద్రకళ, మహేశ్వరి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులై రుణమాఫీ కాని రైతులు అధైర్యపడొద్దు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

అర్హులై రుణమాఫీ కానీ రైతులు అధైర్యపడవద్దని, సాంకేతిక కారణాలతో కొందరికి లిస్ట్‌లో పేర్లు రాలేవని, పేర్లు రానివారు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లాలని, ప్రభుత్వం త్వరలో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రతి ఒక్కరికీ రుణమాఫీ అయ్యేలా చూస్తుందని, ఇది రైతుల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రైతులకు భరోసా కల్పిస్తూ సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ కాలేదని, అర్హులైన వారికి పరిశీలించి తప్పకుండా రుణమాఫీ చేస్తామని హామీఇస్తున్నా.. బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి, రైతులపై రాజకీయం చేస్తున్నారని తెలిపారు. వారి హయాంలో ఎంతమందికి రుణమాఫీ చేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఏ మొఖం పెట్టుకొని రోడ్లపైకి వస్తున్నారని, బిఆర్ఎస్ చేస్తున్న నాటకాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నామని తెలిపారు.

# ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి

నవతెలంగాణ-నిజాంసాగర్

ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించే విధంగా ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించాలని సూచించారు. ఎవరికైతే 18 సంవత్సరాలు నిండాయో వారికి ఓటర్ జాబితాలో చేర్చాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ ఇంటింటి సర్వే ప్రతి గ్రామ పంచాయతీలో పది రోజులలో పూర్తి చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి బిక్షపతి, మండల పంచాయతీ అధికారి అనిత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో గంగాధర్

# ప్రజా ఉద్యమాలకు నిస్వార్థ సేవ

- ప్రొఫెసర్ ముత్యంకు నివాళి

నవతెలంగాణ-బోధన్

ప్రజా రచయిత, సాహితి పరిశోధకుడు ప్రొఫెసర్ ముత్యంకు మంగళవారం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ, పిడిఎస్యు బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని పీఆర్టియూ భవన్‌లో నిర్వహించిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి జి.నడిపి భూమయ్య, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఆర్.గౌతమ్ కుమార్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం బాచన్‌పల్లికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ కే ముత్యం అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని ప్రకటిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు, సహచరులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. 80వ దశకంలో ప్రగతి శీల రాజకీయాలకు ఆకర్షితుడై ప్రజాతంత్ర ప్రజాస్వామిక ఉద్యమాలలో భాగస్వామ్యంతో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడని అన్నారు. ఆ క్రమంలోనే ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షులుగా ఎన్నికై విద్యార్థుల సమస్యలపై అవిశ్రాంతంగా కృషి చేశాడని అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో తెలుగు డిపార్ట్మెంట్లో ప్రొఫెసర్‌గా కూడ పనిచేశారని, ఎంతో నిబద్ధత, అంకితభావంతో, నిజాయితీగా ప్రజా ఉద్యమాలకు నిస్వార్థ సేవలను అందిస్తూ వచ్చారన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామిక ప్రజాతంత్ర ఉద్యమాలలో ముఖ్యంగా పేద ప్రజల కోసం ముందుకొచ్చిన ప్రజా ఉద్యమాలలో అట్టడుగున పడి కనిపించని వాస్తవిక పోరాట చరిత్ర పుటలను వెలికి తీసిన గొప్ప పరిశోధకుడని వారన్నారు. కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ బోధన్ డివిజన్ నాయకులు ఎల్.చిన్నపర్వయ్య, పోశెట్టి, దాల్మల్కా పోశెట్టి, సుధాకర్, సాయినాథ్, రాఘవేంద్ర, ప్రకాష్, జమున, స్వాతి, అర్చన తదితరులు పాల్గొన్నారు.




చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## ఇసుక ట్రాక్టర్లు, జేసీబీ పట్టివేత

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం కల్దుర్కి గ్రామ శివారులో బోధన్ రూరల్ పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, ఒక జేసీబీ ని మంగళవారం పట్టుకుని బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బోధన్ రూరల్ ఏఎస్సై రవీందర్ వివరాల ప్రకారం.. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పెట్టుకోగా పోలీసులను చూసి మరో ట్రాక్టర్ డ్రైవర్ ఇసుకను గుమ్మరించి పారిపోయినట్లు తెలిపారు. అదే క్రమంలో జేసీబీ వాహనదారుడు సైతం పారిపోయే ప్రయత్నం చేయగా దానిని స్వాధీనం చేసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.



ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటిన ఎంపిఓ

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మండలంలోని బొమ్మన్ దేవ్‌పల్లి గ్రామపంచాయతీని ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ సూర్యకాంత్ మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలోని ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంక్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ వద్ద ఉన్న అంగన్‌వాడి కేంద్రం వద్ద ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రజలు ఉన్నారు.

## నీటి సంఘాల అభిప్రాయాలు సేకరణ

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద డైరెక్టర్ జనరల్ చీఫ్ ఇంజనీర్ వాటర్ రిసోర్సెస్ డెవలప్మెంట్ అధికారి రాజా మంగళవారం నీటి సంఘాల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తూ ప్రాజెక్టులోని నీటి సామర్థ్యాన్ని బట్టి ఆ నీటిని ఏ విధంగా వినియోగించుకోవాలనే అంశంపై వాటర్ రిసోర్సెస్ బోర్డు మెంబర్‌లతో చర్చించి అభిప్రాయాలను ఆయన సేకరించారు. కార్యక్రమంలో వాటర్ రిసోర్సెస్ బోర్డ్ మెంబర్స్, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోలమన్, ఏఈఈ శివ తదితరులు పాల్గొన్నారు.

## బంద్ ప్రశాంతం

నవతెలంగాణ-పోతంగల్

మండలంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో చేసిన మంగళవారం బంద్ ప్రశాంతంగా ముగిసింది. దుకాణదారులు బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలిగా దీపిక

**నవతెలంగాణ-కంఠేశ్వర్**



ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా అధ్యక్షురాలిగా దీపికను ఎన్నుకున్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నూతన జిల్లా అధ్యక్షురాలిగా దీపికను ఎన్నుకున్నారు. భవిష్యత్తులో విద్యారంగంలో మహిళలు ఎదుర్కొనే సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కమిటీ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించినందున ధన్యవాదాలు తెలిపారు.



## నేటి భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

**నవతెలంగాణ-ఆర్మూర్**

నేటి భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాల, మాల ఉపకులాల ఐక్యవేదిక నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఎస్‌పి కార్యకర్తలు, మాల, ఉపకులాల అధ్యక్షులు మచ్చర్ల ప్రభాకర్, కోమన్పల్లి రాజన్న, మూగ ప్రభాకర్ మాట్లాడుతూ మొన్న ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జిల ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునసమీక్షించుకోవాలని అన్నారు. జాతులను ఏకం చేయాలి గాని విడగొట్టరాదని చెప్పిన ఆర్టికల్ 341కు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లపై క్రిమీలేయర్ పద్ధతి రుద్దుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ తీర్పుపై నిరసనగా రేపు జరగబోయే భారత్ బంద్‌లో విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బి ఎస్ పి మహారాష్ట్ర కార్యదర్శి నాగ్ సెన్ మాల, టీచర్ భోజన్న, మనోహరాబాద్ గంగన్న, ఐలాపురం మోహన్, డిఎస్ రవి, బ్యాగరి జీవన్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల బాధ్యతల స్వీకరణ

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండల వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో టెక్నికల్ ఎఓగా విధులు నిర్వహించే యం. సుధామాధురి బదిలీపై డిచ్‌పల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిగా వచ్చారు. 11ఏళ్ళ పాటు మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఉన్న రాంబాబు బదిలీపై ఆలూర్ వెళ్లారు. ఇందల్‌వాయి మండల ఇంచార్జి వ్యవసాయ అధికారిగా ఉన్న ప్రవీణ్ కుమార్ గుండెపోటుతో మృతి చెందడంతో డిచ్‌పల్లి వ్యవసాయ అధికారి రాంబాబు ఇంచార్జీగా ఉన్నారు. కామరెడ్డి జిల్లా తాడ్వాయి మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఉన్న శ్రీకాంత్ కుమార్ ఇందల్ వాయి మండల వ్యవసాయ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**



ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గన్నారం స్వాగత తోరణాంకు సమీపన 44వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై మనోజ్‌కుమార్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాకు చెందిన చిన్నగారి కొండయ్య (38) గత మూడు నెలల క్రితం కుటుంబంతో కలిసి గన్నారంకు పనుల కోసం వచ్చారు. మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం రాత్రి వ్యక్తి గత పనుల కోసం ఇందల్‌వాయి మండల కేంద్రానికి వచ్చి తిరిగి గన్నారం గ్రామానికి నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన ఒక గుర్తు తెలియని వాహనం కోండయ్యను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడి కక్కడే మృతి చెందారు. మృతుని తమ్ముడు చిన్నగారి బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్ల ఉన్నట్లు పేర్కొనన్నారు. బతుకు దేరువు కోసం వచ్చి ముడు నేలలకే మృత్యువాత పడ్డారని తోటి మిత్రులు అవేదన వ్యక్తం చేశారు.

## అనుమానాస్పదంగా యువకుడు మృతి

**నవతెలంగాణ-మాక్లూర్**



యువకుని మృతదేహం

ఆలూరు మండలంలోని గుత్ప గ్రామ శివారులో గల చెరువులో అనుమానాస్పద స్థితిలో నాగుర్ల శ్రీకాంత్ (34) అనే యువకుడు మృతి చెందాడు. ఏఎస్ఐ గంగాధర్ కథనం ప్రకారం.. శ్రీకాంత్‌కు రెండు సంవత్సరాల క్రితం మాక్లూర్ గ్రామానికి చెందిన శ్రీలతతో వివాహ మైంది. వీరికి ఒక్క కూతురు జన్మించింది. 6 నెలల క్రితం తల్లిగారింటికి వచ్చినదని, కాన్పు కూడా మాక్లూర్ లోనే జరిగింది. శ్రీకాంత్ భార్యను తీసుకపోవడానికి చాలా సార్లు వచ్చిన భార్య శ్రీలత రాను అనడంతో వెళ్లిపోయాడు. ఆగస్టు 18న ఆదివారం ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో తన భార్య వద్దకు వెళ్లి వస్తా అని ఇంటి నుంచి బయలుదేరి తిరిగి రాలేదు. మంగళవారం ఉదయం గుత్ప గ్రామ శివారులో గల చెరువులో మృత దేహం ఉందని స్థానికులు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులందరూ వెళ్లి చూడటంతో మృతుని తండ్రి నాగూర్ల భూమాన్న తన కుమారుడేనని గుర్తించారు. తన కుమారుడి మరణం పట్ల అనుమానం ఉందని పోలీసులకు పిర్యాదు చేశారు. శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## భవాని ట్యాడీ కోఆపరేటివ్ సొసైటీ-3లో సభ్యత్వాలపై సమగ్ర విచారణ జరపాలి

- గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నకిలీ ఆధార్‌కార్డులను తయారుచేసి, తప్పుడు చిరునామాలతో భవాని ట్యాడీ కోఆపరేటివ్ సొసైటీ-3 నిజామాబాద్‌లో సభ్యత్వం పొందిన వారిపై సమగ్ర విచారణ జరుపాలని, ఫిర్యాదులు చేస్తున్న తమపై బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో 15-09-2016న భవాని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నిజామాబాద్ పేరుతో జిల్లా సహకార శాఖ కార్యాలయంలో నకిలీ ఆధార్ కార్డుల అడ్రస్ సృష్టించి నల్గొండ, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లోని వివిధ గ్రామాల్లో భీమ్‌గల్ మండలంలోని గోనుగొప్పుల, పురాణిపేట్, ముచ్కుర్, సిరికొండ మండలంలోని న్యావనంది వేల్పూర్ గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు టిసిఎస్-3లో సభ్యత్వం పొందారన్నారు. అక్రమంగా సొసైటీలో సభ్యత్వం పొందిన వీరిని తొలిగించి నిజామాబాద్ నగరంలోని గీతకార్మికులకు అవకాశం కల్పించాలని కలెక్టర్ కి, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశామన్నారు. దీంతో రాజగోపాల్ గౌడ్‌కు చెందిన గాయత్రినగర్‌లోని కల్లుబట్టిపై దాడి చేశారు. వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సేపూర్ స్వామిగౌడ్, సేపూర్ జయసింహా గౌడ్, సేపూర్ సుమన్ గౌడ్ తమపైన దాడులు చేయాలని తమ అనుచరులను ఉసిగొల్పుతున్నారని వాపోయారు. తమ ఇండ్లను ముట్టడి చేయాలని, బయట ఎక్కడ కనబడినా దాడి చేయాలని వాట్సప్ గ్రూప్లో మేసేజ్లు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి నుండి తమకు హాని ఉంది కావున రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రాజగోపాల్ రావు, సిరి గాథ స్వామి గౌడ్, ప్రవీణ్ గౌడ్, బావా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్ మెన్ గంగారాంకు లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి

**నవతెలంగాణ-ముప్కాల్**



లైన్ఇన్‌స్పెక్టర్‌ను సన్మానిస్తున్న విద్యుత్ అధికారులు

ముప్కాల్ సబ్ స్టేషన్ 33/11లో లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న గంగా రాం మంగళ వారం లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందుతూ పెర్కిట్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్మూర్ డీఈ సిహెచ్.హరిచంద్ నాయక్ చేతుల మీదుగా పదోన్నతి ఆర్డర్ కాపీని అందుకున్నారు. లైన్ మెన్ నుంచి లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందడం పట్ల విద్యుత్ అధికారులు గంగారాంను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ముప్కాల్, పెర్కిట్ విద్యుత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ సాయుధ పోరాట

# శౌర్యయాత్ర సభలను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ**



శౌర్యయాత్ర సభల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

భారత విప్లవ స్ఫూర్తి దాత "వీర తెలంగాణ సాయుధ పోరాట"స్ఫూర్తితో 2024 సెప్టెంబర్ ఒకటి నుండి పది వరకు జరిగే శౌర్య యాత్ర సభను జయప్రదం చేయాలని కమ్యూనిస్టు, వామపక్ష ప్రజాసంఘాల నాయకులు కోరారు. నిజామాబాద్ నగరంలో మల్లు స్వరాజ్యం ట్రస్టులో మంగళవారం సమావేశం నిర్వహించారు. భూమి, భుక్తి, విముక్తికోసం 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది అమరులయ్యారని తెలిపారు. 10 లక్షల ఎకరాలకు భూమిని పంచి మూడువేల గ్రామాల్లో ప్రజా రాజ్యాన్ని ఏర్పరచారన్నారు. జాగిర్దారుల దౌర్జన్యాలు, రజాకార్ల దోపిడీ ఆకృత్యాలు, నెహ్రూ పటేల్ సైన్యాల అరాచకాలను ఎదిరించిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాటానికి ఉందని వారు తెలిపారు. ఈ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మించాలని అన్నారు. ఆటపాటలతో అమరవీరుల ఆశయాన్ని నెమరు వేసుకొని కర్తవ్యాలకు పదును పెట్టాలని శౌర్య యాత్ర సభలను జయప్రదం చేయాలని వారు ప్రజలను కోరారు. సమావేశంలో కమ్యూనిస్టు, వామపక్ష ప్రజాసంఘాల నాయకులు సిర్ప లింగం, దాసు, నర్సింగ్ రావు మాట్లాడారు. సమావేశంలో రాధాకృష్ణ, నర్సయ్య, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

# దుండగుల్ని కఠినంగా శిక్షించాలి

- ప్రగశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వి. సత్తెమ్మ
- జాతీయ రహదారిపై దుండగుల దిష్టిబొమ్మ దహనం

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

వైద్య కళాశాల విద్యార్థినిని అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగుల్ని కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రగశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వి. సత్తెమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని 63వ నంబర్ జాతీయ రహదారిపై సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో దుండగుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెమ్మ మాట్లాడుతూ... కలకత్తాలో వైద్య కళాశాల విద్యార్థినిపై జరిగిన దారుణమైన అత్యాచారం, హత్య సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ట్రైని డాక్టర్‌పై పాశవికంగా హింసించి, అత్యాచారం చేసి, హత్య చేయడం సిగ్గు చేటన్నారు. కేంద్రం ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం దొషుల్ని పట్టుకొని కఠినంగా శిక్షించాల్సింది పోయి ఒకరిపై ఒకరు నెట్టేసుకోవడం తప్ప మరొకటి చేయడం లేదన్నారు. ప్రధాని మోదీ ఎర్రకోటపై జెండా ఎగరేసి మాట్లాడడం తప్ప.. నేరస్తుల్ని పట్టుకొని ఎన్‌కౌంటర్ చేయడం లేదన్నారు. జరిగిన సంఘటనను రాజకీయంగా వాడుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తుందే కానీ భాధితుల పక్షాన నిలబడడం లేదని విమర్శించారు. సభ్యసమాజం తలదించుకునేలాగా జరిగిన ఘటనను మానవత్వం ఉన్న ప్రతిఒక్కరు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. విధుల్లో ఉన్నవారికే రక్షణ కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యకళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వహించడం శోచనీయమని, సెమినార్ హాల్లో అత్యాచారం జరిగితే కళాశాలలో ఎవరికీ తెలియదు అన్నట్లు వ్యవహరించడం పలు అమానాలకు తావిస్తుందన్నారు. తక్షణమే కేంద్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దు నిద్రమాని నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి న్యాయం చేయాలి డిమాండ్ చేశారు.కార్యక్రమం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కమ్మర్ పల్లి మండల కార్యదర్శి బి.అశోక్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్, అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.కిషన్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.రమేష్, జిల్లా నాయకులు కే.రాజేశ్వర్, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షుడు వి.బాలయ్య, తెలంగాణ ప్రగతిల మహిళా సంఘం కమ్మర్ పల్లి మండల నాయకురాలు వి.రాధక్క, వి.అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకునేలా చూడాలి

- ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**



మండలంలోని ఆయా గ్రామాల్లో ప్లాట్లు కొనుగోలు చేసుకున్న లబ్దిదారులు ఎల్ఆర్ఎస్ ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీఓ శ్రీనివాస్ గౌడ్, నడ్పల్లి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నడ్పల్లి గ్రామపంచాయతీలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎస్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు ప్రభుత్వ ఆదేశానుసారం క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో ప్లాట్లను కొనుగోలు చేసిన లబ్దిదారులకు బ్యాంకు నుండి రుణాలు, ఇతర సౌకర్యాలు నేరుగా పొందే అవకాశం ఉంటుందన్నారు. గతంలో దరఖాస్తులు చేసుకున్నవారికి సమాచారం అందజేయాలని తెలిపారు. ఇంకా ఎవరైనా ఉంటే గ్రామపంచాయతీలో దరఖాస్తులు స్వీకరించి ప్రజలకు సూచించే విధంగా చూడాలని కార్యదర్శులకు అదేశించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ప్లాట్లు కొనుగోలు చేసుకున్న వారు ఉంటే వెంటనే గ్రామ పంచాయతీలో దరఖాస్తులు సకాలంలో చేసుకోవాలని సూచించారు. ప్లాట్లలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని, దరఖాస్తు చేసుకున్న తర్వాత జీరో ట్యాగింగ్ ద్వారా మండల పంచాయతీ అధికారి, మండల రెవెన్యూ అధికారి, నీటిపారుదల శాఖ అధికారి, పంచాయతీ కార్యదర్శి కలిసి ఖాళీగా ఉన్న ప్లాంట్‌ను పరిశీలించి జియో ట్యాగింగ్ చేసిన తర్వాత ప్రభుత్వానికి చెల్లించే రుసుం వివరాలు వస్తాయని ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్ వివరించారు. ఈఅవకాశాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు రమేష్, జయశ్రీ, నరేష్, జూనియర్ అసిస్టెంట్ రజాత్, రాము, సంతోష్, రవి, సంజు, శ్యాంసన్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ చేసిన

# ఐటీ రంగ అభివృద్ధితోనే ఉపాధి

- ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**నవతెలంగాణ-కంఠేశ్వర్/కమ్మర్‌పల్లి**



కంఠేశ్వర్: నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో భారతరత్న, రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ల అర్పించారు. వినాయక్ నగర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడంద్వారా దేశంలో ఎంతో మంది ఆ రంగంలో ఉపాధి పొందుతున్నారని అన్నారు. 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించి దేశ అభివృద్ధిలో యువకుల పాత్ర ముఖ్యమని తెలిపారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామంటే దానిని పగలగొడతామని కేటీఆర్ మాట్లాడుతున్నాడని తెలిపారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టమని చెప్పున్నాడని, 10 సంవత్సరాలు అధికారం లో ఉన్న కేటీఆర్ అసెంబ్లీ ముందు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా ఏం చేశారని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం పై చేయి పెడితే కేటీఆర్‌ను తరిమి కొడతామని రాజీవ్ గాంధీ గురించి మాట్లాడే హక్కు అర్హత కేటీఆర్‌కు లేదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, ముప్పా గంగారెడ్డి, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, వినయ్, రాజేష్, ఉషప్రభాకర్, నర్సింగ్, సాయి కుమార్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

**కమ్మర్‌పల్లి:** మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పేదరిక నిర్మూలన, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాలకు గట్టి పునాదులు వేశారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ ఆశయల సాధన కోసం పాటుపడుతూ, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు ప్రతి ఒక్కరు తమవంతుక కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు పోవాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న 6 గ్యారంటీలతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో ఇంటింటికి తీసుకు పోవాలన్నారు. కార్యక్రమంలో కిషన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్, నాయకులు పాలెపు నరసయ్య, వేముల గంగారెడ్డి, నూకల బుజ్జి మల్లయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, సుంకేట శ్రీనివాస్, పూజారి శేఖర్, దూలూరి కిషన్ గౌడ్, పాలెపు చిన్న గంగారం, వేములవాడ జగదీష్ చారి, అజ్మత్ హుస్సేన్, నల్ల సాయికుమార్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తిపై అవగాహన

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

లయన్ సహారా ఆధ్వర్యంలో స్కాలర్ హై స్కూల్ లో ఎంపవర్ నిర్మాణం అనే జిల్లా గవర్నర్ ఆదేశాల మేరకు పాఠశాలలోని విద్యార్థులకు యువశక్తిని ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశంపై అవగాహన సదస్సును మంగళవారం ఏర్పాటు చేశారు. లయన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నీలో ఉన్న శక్తి అవసరమైనప్పుడు తెలుస్తుందని అన్నారు. దానిని సమయానికి ఉపయోగించుకోవాలని సూచించారు. లయన్ ఉదయ సూర్య భగవాన్ మాట్లాడుతూ.. లయన్ సేవల గురించి, క్లబ్ ఆవశ్యకతపై వివరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహారావు, కార్యదర్శి ధనుంజయ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ కృష్ణవేణి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ అందుతుంది



మాట్లాడతుతున్న రవిప్రకాష్

**నవతెలంగాణ-మాక్లూర్**

అరులైన ప్రతి రైతుకూ రుణమాఫీ వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి ప్రకాష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి నిర్వహించి, రైతు రుణమాఫీపై పత్రిక సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి ప్రకాష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో నాలుగు హామీలు అమలు చేయడం జరిగిందన్నారు. రుణమాఫీ మూడు దఫాలుగా చేశారని, దానిలో కొన్ని సాంకేతిక లోపం వల్ల, బ్యాంకుల నిర్లక్ష్యంతో కొందరు రైతులకు రుణమాఫీ జరుగలేదని తెలిపారు. సీఎం రైతు రుణమాఫీ కోసం రూ. 31 వేల కోట్లు మంజూరు చేశారని, నేటి వరకు రూ. 18 వేల కోట్లు మాఫి చేశారని అన్నారు. గత ప్రభుత్వ ఇచ్చిన హామీల్లో పది సంవత్సరాల్లోనూ రుణమాఫీ సరిగ్గా చేయలేదన్నారు. అర్హులైన రైతులందరికీ నెల లోపు మాఫీ చేస్తారని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ జైల్ సింగ్, మండల ఉపాధ్యక్షులు మోతే చిన్న రాజేశ్వర్, దేవానంద్, శ్రీనివాస్, కలిల్ పాషా, ప్రవీణ్, నాయిమ్, విఠల్, బేగారి రవి తదితరులు పాల్గొన్నారు.

## టాఫిక్ నిబంధనలు పాటించి.. ప్రాణాలను కాపాడుకోండి

- స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్




అవగాహన కల్పిస్తున్న ఎస్‌హెచ్‌వో

**నవతెలంగాణ-ఆర్మూర్**

ట్రాఫిక్ నిబంధనలను పాటించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్ అన్నారు. పట్టణంలోని పెర్కిట్ చౌరస్తా వద్ద మంగళవారం ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని, లేకుంటే జరిమానాలు తప్పవన్నారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబంపై ఆధారపడ్డ భార్య, పిల్లల జీవితాలు ప్రశ్నార్థకం అవుతాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం అభినందనీయం

- సీపీ కల్మేశ్వర్
- నీట్‌లో సీట్లు, ఉద్యోగాలు సాధించిన వారికి అభినందన




ఉద్యోగాలు సాధించినవారిని, నీట్‌లో సీటు వచ్చిన వారిని సన్మానించిన సీపీ

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

నీట్‌లో సీటు వచ్చిన, ఉద్యోగాలు సాధించిన నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులోని పోలీస్ సిబ్బంది పిల్లలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగనవార్-ఐపిఎస్ పోలీస్ కార్యాలయంలో పూల మాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. 603మార్కులతో నీట్‌లో సీటు వచ్చిన ఎ. లాస్య, ఎస్. స్నేహల్ 578 మార్కులు, జె. మౌన 539 మార్కులు సాధించారు. సిబ్బంది పిల్లలు ఎఈఈ ఆర్ అండ్ బి, ఎ.ఈ పాలిటెక్నిక్ లెక్చరర్. గ్రూప్ 4. ఎస్.ఎస్.సి. జేఈ ఉద్యోగాలు సాధించి సత్తా చాటారు. ఇస్రోలో ఇంటర్వ్యుకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ.. 24 గంటల పాటు విధినిర్వహణలో నిమగ్నమైఉండటం వల్ల సిబ్బంది పిల్లలు చదువులో రాణిస్తూ అత్యుత్తమ మార్కులు సాధించడం ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) బి. కోటేశ్వర రావు, ఆర్మ్డ్ రిజర్వు ఎసిపి నాగయ్య, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | ఆగస్టు 21, 2024 | www.navatelangana.com

## పీఆర్‌టీయూ జిల్లా మహిళా కార్యదర్శికి సన్మానం


పద్మను సన్మానిస్తున్న పలువురు

**నవతెలంగాణ-లింగంపేట్**

కామారెడ్డి పిఆర్టియు టిఎస్ జిల్లా మహిళా కార్యదర్శిని ఐలాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ శాలువా కప్పి మంగళవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని అయిలాపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న పద్మ అనే ఉపాధ్యాయురాలు కామారెడ్డిలో ఇటీవల జరిగిన పిఆర్‌టియు టిఎస్ నూతన కార్యవర్గంలో పద్మాను మహిళా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. దీంతో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య


మహేష్ మృతదేహం

**నవతెలంగాణ-వర్ని**

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారడు. ఈ ఘటన మోస్రా మండల కేంద్రంలో మంగళవారం చోటుచేసుకోంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అంగీర్గ మహేష్ (40) తాగుడుకు పూర్తిగా బానిసయ్యాడు. చేసిన పని డబ్బులు ఇంట్లో ఇవ్వకుండా తాగుడుకే ఖర్చు చేస్తుండేవాడు. ఇంట్లో పెద్దలు, మృతుని భార్య తాగుడు మానుకోమని చెప్పటంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే మాటంటే లెక్కేలేదు

### కమిషనర్ ఆదేశాలూ బేఖాతర్

- మున్సిపల్ అధికారుల తీరు పట్ల సర్వత్రా విమర్శలు
- వర్షాలకు చిత్తడిగా మారిన రోడ్లు..
- కనీసం నడిచివెళ్లే పరిస్థితి లేక తీవ్ర ఇక్కట్లు



నడిచేందుకు వీలులేకుండా చిత్తడిగా మారిన రోటరీనగర్‌లోని రోడ్డు నెంబర్-6.. గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

**నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్**

రోడ్డు సమస్యపై కాలనీవాసుల వినతిమేరకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అదే అంశంపై మున్సిపల్ కమిషనర్ మకరంద్ సైతం ఆదేశాలు ఇచ్చారు. అయినా మున్సిపల్‌లోని ఇంజినీరింగ్ సెక్షన్ అధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. స్వయాన ఎమ్మెల్యేతో పాటు ఐఏఎస్ అయిన మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు పట్టని అధికారులు.. ఇక సామాన్యుల అర్జీలను ఎలా పరిష్కరిస్తారో ప్రశ్నార్థకంగా మారింది.

గతంలో కురిసిన వర్షాలకు మట్టిరోడ్లన్నీ గుంతలమయంగా మారి చిత్తడిగా మారడంతో వాటిపై రాకపోకలకు, కనీసం నడిచి వెళ్లేందుకు వీలు లేకుండా మారిందని నగరంలోని 7వ డివిజన్‌లో గల రోటరీనగర్ రోడ్ నెంబర్ 6 వాసులు ఇటీవల ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తతో పాటు మున్సిపల్ కమిషనర్ మకరంద్‌ను కలిసి మొరపెట్టుకున్నారు. ఆగస్టు 7వ తేదీనా పలువురు కాలనీవాసులు వెళ్లి వినతిపత్రం అందజేశారు. నిధుల సమస్య ఉందని, దీంతో పాటు సీసీ రోడ్డు పనులు ప్రారంభించేందుకు మరో రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందని కాలనీవాసులకు తెలిపారు. అయితే అంతవరకు డిస్పోజల్ వేస్టేజీ, మొరం వేసి చదును చేయాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు అటు ఎమ్మెల్యేతో పాటు ఇటు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

ఆదేశాలు జారీ చేసి 15 రోజులవుతున్నా.. అధికారులు తట్టెడు మట్టి తెచ్చి పోయలేదు. సదరు ఇంజినీరింగ్ సెక్షన్ ఏఈకు కాలనీవాసులు పలుమార్లు ఫోన్ చేసినా రేపుమాపు అంటూ మరో రెండు రోజులంటూ కాలయాపన చేస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. ఎమ్మెల్యే, కమిషనర్ మాటలే పట్టించుకోని అధికారులు.. మేము అడిగితే పనులు చేస్తారా..? అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే సోమవారం కురిసిన భారీ వర్షంతో రోడ్డు మరింత చిత్తడిగా మారిందని, కనీసం నడుచుకుంటూ వెళ్లిన బురదలో కాళ్లు ఇరుక్కుపోతున్నాయని వాపోతున్నారు. బురదమయంగా మారిన రోడ్లను చూసి ఆటోలు సైతం లోపలి వరకు రావడం లేదని వాపోతున్నారు. బైక్‌లమీదు వెళ్తున్న క్రమంలో బురదకు బైక్‌లు జారిపడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అయినా స్థానిక కార్పొరేటర్, మున్సిపల్ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. మున్సిపల్ కమిషనర్, ఎమ్మెల్యే స్పందించి మొరం పోసి తాత్కాలిక మరమ్మతులు చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

### రెండు రోజులన్నారు.. పత్తాలేరు



ఎమ్మెల్యేను కలిసిన సందర్భంగా ఇంజినీరింగ్ సెక్షన్ ఏఈ సెల్‌ఫోన్ నెంబర్ ఇచ్చారు. తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టకపోతే ఫోన్ చేయాలని సూచించారు. ఆయనకు ఎప్పుడు ఫోన్ చేసినా రెండు రోజుల్లో మొరం పోస్తారని చెప్తున్నారని కానీ ఇప్పటికీ పత్తా లేదు. మా గల్లీకి రెండుసార్లు వచ్చి వెళ్తే మా ఇబ్బందులు ఎంటో తెలుస్తాయి. ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ ఆదేశాలే పట్టని అధికారులపై.. ఇంకా ఎవరికి ఫిర్యాదు చేయాలి..? **- సుజాత. కాలనీవాసులు**

### చుట్టాలెవరూ ఇటువైపు వస్తలే

మా రోడ్డు దుస్థితి చూసి చుట్టాలెవరూ మా ఇంటి వైపు వస్తలేరు. రాఖీల పండుగకు సైతం రాఖీ కట్టేందుకు మమ్మల్నే పిలిచారు. రోడ్డు బురదమయంగా మారడంతో బైక్‌పై వెళ్తున్న క్రమంలో ఎక్కడ పడిపోతామోనని భయమేస్తుంది. ట్రాక్టర్‌లు వెళ్తుండటంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. పిల్లలను స్కూల్‌కు తీసుకెళ్లే క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. **- మౌనిక. కాలనీవాసులు**

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి



**నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్**

చేపల వేటకు వెళ్లి కాళ్లకు వలచుట్టుకొని నీటిలో మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని బంజారా తండాలో చోటుచేసుకుంది. ఎస్ఐ మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బంజారా తండాకు చెందిన పీర్‌సింగ్ (39) సోమవారం రాత్రి తాండూర్ శివారులో గల నాగన్నయ్య చెరువుకు చేపల వేట వెళ్లాడు. మంగళవారం ఉదయం అయినా ఇంటికి తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు నాగయ్య చెరువు వద్దకు వెళ్లి గాలించగా మృతునికి సంబంధించి ద్విచక్ర వాహనం ఉండడంతో చెరువులో గజ ఈతగాళ్ళతో వెతికించారు. దీంతో పీర్‌సింగ్ శవం లభ్యమైంది. కాళ్లకు వల చుట్టుకోవడంతో ఈత కొట్టడం సాధ్యం కాక ఊపిరాడక నీటిలో మునిగి మృతి చెందినట్లు ఎస్సై మల్లారెడ్డి పేర్కొన్నారు. భార్య నాన్‌కి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- బోధన్ రూరల్ సీఐ కోల నరేష్

**నవతెలంగాణ-బోధన్**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మోసగాళ్ల చేతిలో చిక్కకుండా అప్రమత్తంగా ఉండాలని బోధన్ రూరల్ సీఐ కోల నరేష్ అన్నారు. సోమవారం రాత్రి సాలూర మండలంలో ఆయన సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తప్పకుండా హెల్మెట్లను ధరించాలని, తద్వారా ప్రమాదాల నుంచి బయటపడే అవకాశం ఉందన్నారు. హెల్మెట్ ధరించకుండా తిరిగే వారికి జరిమానాలు విధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై రవీందర్ ఉన్నారు.

## హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలి

- సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ

**నవతెలంగాణ-కామారెడ్డి**

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలన 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని అన్నారు. ప్రజలను నిర్లక్ష్యం చేశారని, ప్రజా సమస్యలను పరిష్కరించకుండా దాటవేశారని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తామని అనేక రకాల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తయినా, నామ్ కే వాస్తే ఒకటి రెండు పథకాలను అమలు చేసి మిగతా సమస్యలను గాలికి వదిలేశారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందకపోవడం వలన ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 22న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు ఎ.ప్రకాష్, జి.సురేష్, కిషోర్, నారాయణ, రమేష్, మహిళా సంఘం జిల్లా నాయకులు ఏ.అనిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో దుర్కి సొసైటీ ఆదర్శం

- సొసైటీ అభివృద్ధికి కృషి
- సొసైటీ చైర్మన్ డివిటి శ్రీనివాస్ యాదవ్

**నవతెలంగాణ-నసురుల్లాబాద్**

జిల్లాలోనే దుర్కి వ్యవసాయ సహకార సంఘంను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ డివిటీ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మండలంలోని దుర్కి పీఏసీఎస్ సొసైటీ పరిధిలో 22 లక్ష రూపాయలతో అదనపు భవనాన్ని సొసైటీ చైర్మన్ డివిటీ శ్రీనివాస్ యాదవ్, పాలకవర్గంతో కలిసి ప్రాంభించారు. దుర్కి సొసైటీ పరిధిలో రైతులకు సేవలు అందించిన వ్యవసాయ ఏఇఓ జ్ఞానేశ్వర్, ఎన్‌డిసిసి బ్యాంక్ మేనేజర్ సందీప్‌ను సన్మానించారు. దుర్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన నీలం లావణ్య, గొడుగు వర్షిణి, చిలివేరి వెన్నెలకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. అలాగే దుర్కి సొసైటీలో 77 మంది రైతులకు 37 లక్షల రూపాయల కొత్త రుణాల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్, వైస్ చైర్మన్ మెగావత్ అరుణ్, కార్యదర్శి గంగారాం, బ్యాంక్ మేనేజర్ ఎం.సందీప్, డైరెక్టర్లు సరిచంద్, గంగారాం, మొగులవ్వ, జాహిర, పురం శ్రీనివాస్, సిబ్బంది సుధాకర్, కిషన్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి
- మండల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి

**నవతెలంగాణ-దోమకొండ**

వసతి గృహాలలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ వసతి గృహాల ప్రిన్సిపాల్, వార్డెన్‌కు సూచించారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్, సీతారాంపల్లి గ్రామంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు మెనూ ప్రకారంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. వసతి గృహాల ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సంగమేశ్వర్ గ్రామంలో కంపోస్ట్ షెడ్డు నందు సేంద్రీయ ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించి తగు సూచనలు పంచాయతీ కార్యదర్శికి జారీచేశారు. గ్రామంలోని నర్సరీని ఉన్న హెూమ్ స్టీడ్ ప్లాంటేషన్ మొక్కలను పంపిణీ చేయాలనీ, వైకుంఠధామాన్ని సందర్శించి బయో ఫెన్సింగ్‌ను పరిశీలించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, బాలింతలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మమత, పంచాయతీ కార్యదర్శులు వసంత సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు పరిశీలన

**నవతెలంగాణ-లింగంపేట్**

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో మంగళవారం పారిశుధ్య పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి నరేష్ పరిశీలించారు. బస్టాండ్ ప్రాంతంలో రోడ్లపై చెత్తచెదారం వేయకుండా వ్యాపార సముదాయాల నిర్వాహకులకు ఇప్పటికే సూచించినట్టు తెలిపారు. రోజువారిగా ఉదయం చెత్తట్రాక్టర్‌లో చెత్తను వేయాలని ఆయన అన్నారు. పారిశుధ్యం లోపించకుండా గ్రామపంచాయతీ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు విషజ్వరాల బారిన పడకుండా రోడ్లపై మురికి కాలువల్లో చెత్తవేయవద్దని తెలిపారు. వేసిన చెత్తను వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించాలన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీఓ మలహరి, కార్యదర్శి శ్రవణ్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దు

**నవతెలంగాణ-ఎడపల్లి**

రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దని మండల వ్యవసాయ అధికారి సిద్ధ రామేశ్వరం అన్నారు. మండలంలో మూడు విడుతల్లో రైతుల ఖాతాలో నిధులు జమ అయ్యాయని, కొన్ని సాంకేతిక కారణాలతో బ్యాంకు ఖాతాలో సరిగా లేనివి, కుటుంబ నిర్ధారణ జరగని ఖాతాలు, ఆధార్ నంబర్లు తప్పులు ఉన్నవి, పాస్‌బుక్ నెంబర్లు సరిగా లేనివి, బ్యాంకు ఖాతాలో ఉన్న పేరుతో ఆధార్లో ఉన్న పేరుతో సరిపోని ఖాతాలు, కొన్ని కారణాలవల్ల కొంతమంది రైతులకు ఖాతాలో జమ కావడం లేదని వివరించారు. రైతులు విజ్ఞప్తులను ఫిర్యాదులను స్వీకరించడానికి మండలంలో ఎడపల్లి రైతు వేదిక, జాన్కంపేట్ రైతువేదికల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి రైతుల నుంచి విజ్ఞప్తులను ఫిర్యాదులను తీసుకుంటున్నట్టు రైతులకు భరోసా కల్పించారు.

## రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం చేయొద్దు

- తెలంగాణ ఐకాస కన్వీనర్ గోపాల్‌రెడ్డి

**నవతెలంగాణ-బోధన్**

రైతు రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రామాణికం చేయవద్దని తెలంగాణ ఐకాస కన్వీనర్ గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ చాలా మంది రైతులకు అమలు కాకపోవడంతో వారు ఆందోళనకు గురవుతున్నారని కావున వారికి తక్షణమే రుణమాఫీ చేయాలన్నారు. రైతుల ఆందోళనలను అర్థం చేసుకుని జరిగిన తప్పులను సరిచేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు జారీ చేయలేనందున ప్రస్తుతం రుణమాఫీకి రేషన్ కార్డును ప్రామాణికం చేయరాదని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను చెల్లించే వారికి రుణమాఫీ విషయంలో స్పష్టత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన డిసెంబర్ 18 కటాఫ్ తేదీని తొలగించి అర్హులైన వారందరికీ న్యాయం చేయాలన్నారు. గత ప్రభుత్వం పాలనపై రైతులు ఎలాగైతే అసహనం వ్యక్తం చేశారో, ఈ ప్రభుత్వం కూడా అలాంటి పరిస్థితి తలెత్తకుండా చూసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శివరాజ్, మహేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## రెండు లక్షలలోపు మూడో విడత రుణమాఫీ

- సింగిల్ విండోలో 63 మంది రైతులకు రూ.56,18,570 మాఫీ

**నవతెలంగాణ-మద్నూర్**

అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షలలోపు మూడో విడత రుణమాఫీ చేశారు. ఈ రుణమాఫీలో భాగంగా మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో 63 మంది రైతులకు రుణమాఫీ కింద రూ.56 లక్షల 18వేల 570 వచ్చినట్లు సింగిల్ విండో కార్యదర్శి జే.బాబురావు తెలిపారు. మూడో విడత రుణమాఫీ ప్రకటన ప్రభుత్వం చేయడంతో వ్యవసాయ రైతులు సింగిల్ విండో కార్యాలయానికి తరలివచ్చి రుణమాఫీ లిస్టును చూసుకుంటున్నారు.

## కామారెడ్డి బంద్ ప్రశాంతం

**నవతెలంగాణ-కామారెడ్డి/సదాశివనగర్**

ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి బంద్‌కు పిలుపునివ్వడంతో బంద్ ప్రశాంతంగా జరిగింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బంద్‌కు పిలుపునివ్వగా.. దుకాణాల సముదాయాల యజమానులు, వెండి, బంగారం వ్యాపార దుకాణాలు, పాఠశాలలు, కళాశాలలు యజమానులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. అత్యవసర సేవలైన మెడికల్, ఆస్పత్రిలు మాత్రమే యథావిధిగా కొనసాగాయి.

**సదాశివనగర్ :** బంగ్లాదేశ్‌లో హిందువుల దాడిని నిరసిస్తూ మంగళవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండలంలో బంద్ నిర్వహించారు. స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంక్‌లు, హెూటల్ నిర్వాహకులు బంద్ పాటించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్తగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కరాటేలో విద్యార్థుల ప్రతిభ

**నవతెలంగాణ-బోధన్**

షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో ఈ నెల 18న 35వ జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీలలో బోధన్ నియోజకవర్గానికి చెందిన పలువురు విద్యార్థులు కరాటేలో వారి ప్రతిభను చూపారు. పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నిర్వాహకులు మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా మంగల్‌పాడ్ గ్రామంలో కరాటే మాస్టర్లు ఖయ్యూం, పల్లవిలను గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు.

# రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు


కామారెడ్డి : రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

**కామారెడ్డి :** రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిజాంసాగర్ రోడ్‌లో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశానికి ఎన్నో ఎనలేని సేవలు అందించిన గొప్ప మహానాయకుడని తెలిపారు. దేశం ఇంత అభివృద్ధి చెందడానికి రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన ఐటీ టెక్నాలజీ, 18 సంవత్సరాలకు ఓటు హక్కును కల్పించి యువకులకు ఎంతో సేవ చేశారని వివరించారు. పేద ప్రజల అభ్యున్నతి కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి దోహదపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్లరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, కారంగుల అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రసన్న, వంశీ, అంజత్, ఉడుదుండ రవి, మాజీ కౌన్సిలర్ జమీల్, బీసీ చైర్మన్ గుడ్ల శ్రీనివాస్, పంపర లక్ష్మణ్, రానా ప్రతాప్, రంగా రమేష్, యూసుఫ్, సిద్ధి, జమీల్, కిరణ్, జమీల్, విక్రమ్, లక్కపతిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎడపల్లి :** రాజీవ్‌గాంధీ జయంతిని మండలంలోని దుబ్బా తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రాత పుస్తకాలు, అలాగే పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, ఎడపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐరండ్ల నవీన్, రత్నాకర్ రెడ్డి, రామావత్ మోహన్, పత్లోత్, మగయ్య, ధరవత్ శంకర్, రమావత్ చంద్రు, చత్రు, ఎజాస్, శేఖర్ రంజిత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మద్నూర్ :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవ భారత నిర్మాత నవ యువతకు స్ఫూర్తి ప్రదాత మాజీ ప్రధాని, భారతరత్న గ్రహీత స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, మాజీ అధ్యక్షుడు వట్నాల వార్ రమేష్, పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు, స్వామి, రామ్ పటేల్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, కొండ గంగాధర్, బాలు యాదవ్, హనుమంతు యాదవ్, నాయకులు, పాల్గొన్నారు.

**దోమకొండ :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు చంద్రయ్యగారి అనంత రెడ్డి, మాజీ జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తిరుమలగౌడ్, మండలాధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ.. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హయాంలో ఐటీ, ఆయా రంగాలలో అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆశబోయిన శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బరబోయిన స్వామి, జిల్లా సెక్రెటరీ తాటిపల్లి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ నరసయ్య, నాయకులు రామస్వామి గౌడ్, నల్లపు శీను, నర్సారెడ్డి, కదిర గోపాల్ రెడ్డి, సిద్దారెడ్డి, ఎండి షమ్మీ, పుల్లబోయిన రమేష్, నాగారపు రాములు, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఎడపల్లి : దుబ్బతండాలో చిత్రపటానికి నివాళి


దోమకొండ : ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

# రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

**నవతెలంగాణ-కామారెడ్డి**

రైతులందరికీ రుణమాఫీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు డిమాండ్ చేశారు. మంగళవారం మాచారెడ్డి మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాన్ని విస్మరించి ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని, గత ప్రభుత్వం చేసిన తప్పులు చేయకుండా రైతు రుణమాఫీ అందరికీ చేయాలని డిమాండ్ చేశారు.

కొందరికి మాత్రమే రుణమాఫీ చేసి మిగతా రైతులను పక్కకు పెట్టారని విమర్శించారు. బ్యాంకర్లు సైతం రైతులను రకరకాల ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బ్యాంకర్, మేనేజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు లిమ్యానాయక్, మండల నాయకులు నరహరి, మంగ్య నర్సింలు, బానోత్ మధ్య నాయక్, భూక్య తదితరులు పాల్గొన్నారు.